క్లుప్తంగా

దుర్గమ్మకు మంత్రి 'ఎర్రబెల్లి' పూజలు



పాలకుర్తి టౌన్: మండలంలోని మల్లంపల్లిలో సోమవారం రాత్రి జరిగిన దుర్గమ్మ పండుగలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గమ్మకు పూజలు చేశారు. దుర్గమ్మతల్లి గ్రామస్తులను చల్లగా చూడాలని కోరారు. మంత్రికి మల్లంపల్లి గ్రామ ప్రజలు ఘనంగ స్వాగతం పలికారు. ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మార్కెట చైర్మన్ రాంబాబు, పోషల వెంకన్న, వీరస్వామి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సభా స్థలి పరిశీలన



స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఉన్న స్థలంలో నేడు(మంగళవారం) నిర్వహించనున్న బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ మినీ ప్లీనరీ సమావేశాన్ని పురస్కరించుకుని సభాస్థలిని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినో త్సవం ఈనెల 27న నియోజకవర్గాల పరిధిలో ప్లీనరీలను నిర్వహించనున్నట్లు తెలి పారు. ఇందులో భాగంగా ఈనెల 25న ఘన్‌పూర్‌లో నిర్వహించే బీఆర్ ఎస్ నియోజకవర్గ ప్లీనరీని దాదాపు 3,500 మంది పార్టీ ప్రతినిధులతో నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మండలాల వారిగా పార్టీ ప్రతినిధులకు బీఆర్‌ఎస్ జెండాలు, కండువాలు పంపిణీ చేశారు.

పరిహారం ఇవ్వాలి

బచ్చన్నపేట: మండలంలోని పలు గ్రామాల్లో వడగళ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.40 వేల పరిహారాన్ని ఇవ్వాలని వైఎస్సార్‌టీపీ జనగామ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తమ్మడపల్లి, బచ్చన్నపేట, గంగాపూర్, నాగిరెడ్డిపల్లి, పడమటికేశ్వాపూర్, సాల్వాపూర్, కొన్నె, లింగంపల్లి గ్రామాల్లో పర్యటించి నష్టపోయిన పంటలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పంట చేతికి వచ్చే దశలో వడగళ్ల వర్షంతో పంట మొత్తం నేల పాలు అయిందని, పంట నష్టపోయిన రైతులకు పది రోజుల్లో పరిహారం అందించాలని అన్నారు. జిల్లా నాయకులు బొడ్డు ప్రవీణ్, మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, నాయకులు మానుగళ్ల మధు, శివ, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవం



జనగామ రూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పబ్లిక్ అడ్మినిస్ట్రేటివ్ విభాగం ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎ.నర్సయ్య మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలు అభివృద్ధి చెంది ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, శైలజ, కళ్యాని, మోహన్ ఉన్నారు.

నేలవాలిన వరి పరిశీలన



లింగాలఘణపురం: మండలంలో ఆదివారం ఈదురు గాలులతో కూడిన వర్షం, వడగళ్లతో నేలవాలిన వరి పంటను సోమవారం తహసీల్దార్ అంజయ్యతో కలిసి ఏఓ వెంకటేశ్వర్లు పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు. మండలంలోని పటేల్‌గూడెం, నవాబుపేట, కుందారం, నేలపోగుల, లింగాలఘణపురం, గుమ్మడవెల్లి గ్రామాల్లో 125 ఎకరాలకు పైగా వరి పంట నేలవాలినట్లు గుర్తించామని ఏఓ వివరించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రఘునాథపల్లి: మండలంలోని నిడిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2002–03 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన ఆనాటి బాల్య స్నేహితులు మళ్లీ కలుసుకున్నారు. రెండు దశాబ్దాల తర్వాత పూర్వ విద్యార్థులు సోమవారం అదే పాఠశాలకు చేరుకొని సమ్మేళన కార్యక్రమం చేపట్టారు. ఒకరికొకరు పలకరించుకొని పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.

చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం..



చిల్పూరు: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి

చిల్పూరు: యాసంగిలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. మండలంలోని నష్కల్, వెంకటాద్రిపేట, మల్కాపూర్, కొండాపూర్ గ్రామాల్లో సోమవారం ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజుతో కలిసి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ కృష్ణారెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ యాదగిరి, ఏపీఎం ఈద రమేష్‌కుమార్, ఎంపీటీసీలు ఉమసమ్మయ్య, పాశం శిరీష, ఎన్నకూస కుమార్, కొంగరి రవి, స్వప్న, రఘుపతి, లోడెం రజితల సుధాకర్, ఐలమ్మ, నాయకులు రంగు హరీష్, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, ఉప సర్పంచ్ వంశి, వెన్నం మాదవరెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దళారులకు ధాన్యం విక్రయించొద్దు

బచ్చన్నపేట: ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని అన్నదాతలు మధ్య దళారులకు విక్రయించొద్దని, మద్దతు ధరకు విక్రయించాలని రైతుబంధు సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బచ్చన్నపేట, బసిరెడ్డిపల్లి, కొడవటూరు, కేసిరెడ్డిపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, మండల అధ్యక్షులు బొడిగం చెంద్రారెడ్డి, సర్పంచ్‌లు గంగం సతీష్‌రెడ్డి, బాలగోని పర్శరాములు, మల్లవరం దివ్య, ఉప సర్పంచ్‌లు హరికృష్ణ, రమేష్, మధు , ఎంపీటీసీ వేణుగోపాల్, ఏపీఎం మురహరి, మండల కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, నాయకులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

రఘునాథపల్లి: కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెట్టకుండా వేగవంతంగా కొనుగోళ్లు చేపట్టాలని ఎంపీపీ మేకల వరలక్ష్మి అన్నారు. మండలంలోని రఘునాథపల్లి, భానాజీపేట, జాఫర్‌గూడెం, చర్లతండా, కోమళ్లలో ఆమె స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఏపీఎం సారయ్య, సీసీ సంపత్, ఏఈఓలు పాల్గొన్నారు.

కంచనపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో...

మండలంలోని కుసుంబాయితండా, మేకలగట్టు, మంగళిబండతండా, మండలగూడెం, గోవర్ధనగిరి, ఖిలాషాపూర్‌లో కంచనపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో చైర్మన్ చీమలపాటి రవీందర్, డైరెక్టర్లతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ ప్రారంభించారు. సర్పంచ్‌లు దరావత్ రమేష్, గడ్డమీది సంధ్యారాణి, ఉత్తెపు ఉమారాణి, ఎంపీటీసీ అల్లిబిల్లి కృష్ణ, సీఈఓ వంగ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మన్ మూడ్ ధర్మా, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల ప్రారంభం

తరిగొప్పుల: రాష్ట్ర ప్రభుత్వం రైతుల బాగు కోసం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ కేశిరెడ్డి ఉపేందర్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంతో పాటు బొత్తలపర్రె, అంకుషాపూర్ గ్రామాల్లో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బాశెట్టి హరిప్రసాద్ ,సర్పంచులు ప్రభుదాస్, బాలమణి, కమల, బుచ్చిరాజ్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు మధుసూదన్‌రెడ్డి, జుంలాల్ నాయక్, ప్యాక్స్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



బచ్చన్నపేట: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రమణారెడ్డి

క్రమబద్ధీకరించండి



పోస్టుకార్డులతో నిరసన తెలుపుతున్న కార్యదర్శులు

రఘునాథపల్లి: తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సోమవారం సీఎం కేసీఆర్‌కు పోస్టు కార్డులు పంపారు. నాలుగేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్నప్పటికీ ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేయకపోవడం పట్ల మండల పరిషత్ కార్యాలయం మందు పోస్టు కార్డులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మహేష్, భాస్కర్, విజయ్‌కుమార్, సాయిబాబా, సంతోష్, నర్సింహులు, మధు, అశోక్, శివకుమార్, నరేష్ నర్మదా, సుజలా, మౌనిక, పూజిత, సంధ్యారాణి, బానుప్రియ, రాధిక పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

జఫర్‌గఢ్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు టి.రాజు డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడంతో పాటు పోస్టు కార్డు ఉద్యమ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సమ్మె నోటీసును స్థానిక ఎస్సై మాధవ్‌గౌడ్‌కు అందజేశారు. కార్యక్రమంలో ప్రశాంత్, రాజేందర్, అంజయ్య, స్వప్న, హరీష్, లక్ష్మణ్, ప్రశాంత్, నవీన్, రాధిక, శైలజ, మల్లేష్, కనకరాజు, అశ్విని, సృజన, రవి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి

చిల్పూరు: గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని హెచ్ఈఓ బుచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ భూక్య సరిత కోరారు. మండలంలోని ఫత్తేపూర్‌లో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేయగా సర్పంచ్ రూప్లానాయక్ ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

దేవరుప్పుల: తెలంగాణ ప్రభుత్వం పల్లె ప్రజల ముంగిట అందించే కంటివెలుగును వినియోగించుకోవాలని ఎంపీపీ బస్వ సావిత్రి సూచించారు. సోమవారం సీతారాంపురం పంచాయతీ కార్యాలయంలో మే నెలలో తలపెట్టే కంటి వెలుగు వైద్య శిబిర నిర్వహణ అమలుపై సమీక్ష చేపట్టి కరపత్రాలను ఆవిష్కరించారు. సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, ఉప సర్పంచ్ యాకుబ్‌పాషా, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడుత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొవాలని జెడ్పీటీసీ కేలోత్ సత్తమ్మ కోరారు. రేగులతండలో సర్పంచ్ గుగులోత్ విజయ్‌తో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. డాక్టర్ పేరం విజయ వర్షిణి, సీహెచ్ఓ దయాకర్, కార్యదర్శి జిలుకర రేణ, ఉపసర్పంచ్ సురేష్, ఆప్తాల్మిక్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



కొడకండ్ల: శిబిరాన్ని ప్రారంభిస్తున్న సత్తమ్మ

ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

తరిగొప్పుల: నేడు(మంగళవారం) బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. అధికార ప్రతినిధి చిలువేరు లింగం అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం నాయకులు, కార్యకర్తలు మండలకేంద్రంలో జెండా ఆవిష్కరణలో పాల్గొనాలని కోరారు. గ్రామశాఖ అధ్యక్షుడు రాజారాం, డీసీసీబీ డైరెక్టర్ ఉపేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు మధుసూదన్‌రెడ్డి, జుంలాల్‌నాయక్, సుదర్శన్ గౌడ్, రాజేశ్వర్‌గౌడ్, చెన్నూరి సంజీవ, సుధీర్, వెంకట్‌రెడ్డి, రాజయ్య, కృపయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జగన్మోహన్‌రెడ్డి

పోస్టర్ ఆవిష్కరణ

స్టేషన్‌ఘన్‌పూర్: ఈనెల 29, 30వ తేదీల్లో జనగామ పట్టణంలో నిర్వహించనున్న రజక వృత్తిదారుల మహాసభలకు సంబంధించిన పోస్టర్లను డివిజన్ కేంద్రంలో సోమవారంలా సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక రజక కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రజక సంఘం జిల్లా నాయకుడు పొన్న భిక్షపతి మాట్లాడారు. అధిక సంఖ్యలో రజకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఉపేందర్, రమేష్, రవి, బిక్షపతి, శ్రీనివాస్, శేఖర్, రమేష్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం



లింగాలఘణపురం: ప్రగతి పత్రాలను అందజేస్తున్న సీఎంఓ నర్సింహారావు, హెచ్‌ఎం

లింగాలఘణపురం: విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమైందని సీఎంఓ (కమ్యూనిటీ మోబలైజేషన్ ఆఫీసర్) నర్సింహారావు అన్నారు. సోమవారం మండలంలోని చీటూరు పాఠశాలలో హెచ్‌ఎం శంకర్‌రెడ్డి అధ్యక్షతన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో సీఎంఓ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులకు ప్రాథమిక అంశాలపై తర్ఫీదు ఇవ్వాలన్నారు. సెక్టోరియల్ ఆఫీసర్ రమేష్, సర్పంచ్ మల్లేశం, ఎస్ఎంసీ చైర్మన్ బండారి ప్రభాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జఫర్‌గఢ్: సమావేశానికి హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు

అవగాహన కల్పించాలి ..

జఫర్‌గఢ్: వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రణాళికపై విద్యార్థులకు తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు శోభారాణి, దేవుళపల్లి శ్రీకాంత్ కోరారు. మండలంలోని తిమ్మంపేట, మోడల్‌స్కూల్‌లో 6వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు ఖాళీగా ఉండకుండా చదువుపై దృష్టి సారించేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభినందనీయం

చిల్పూరు: అంగన్‌వాడీల్లో చేరిన విద్యార్థులను చదువుతో పాటు ఆటపాటల్లో తీర్చిదిద్దడం అభినందనీయమని సర్పంచ్ రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని చిల్పూరు–1 సెంటర్‌లో సోమవారం టీచర్ గాదె నీన ఆధ్వర్యంలో చిన్నారులకు ఆటలు, పాటలు, డాన్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఉప సర్పంచ్ మహేందర్, ఎస్ఎంసీ చైర్మన్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్కువ మందికి పని కల్పించాలి



మాట్లాడుతున్న శ్రీధర్‌స్వామి

జఫర్‌గఢ్: గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి పనుల్లో ఎక్కువ మంది కూలీలకు పని కల్పించాలని ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి కోరారు. మండలంలోని సాగరంలో ఉపాధి పథకం ద్వారా చేపడుతున్న చెరువు పూడికతీత పనులను ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో పని విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున ఉదయాన్నే కూలీలు పనులు చేసి ఇంటికి వెళ్లాలని ఆయన సూచించారు. ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా రేణుకా ఎల్లమ్మ బోనాలు



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని పాంనూర్‌లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న రేణుకా ఎల్లమ్మ కల్యాణ మహోత్సవాలను పురస్కరించుకుని సోమవారం ఎల్లమ్మ తల్లి బోనాలను వైభవంగా నిర్వహించారు. ముందుగా సర్పంచ్ కోతి రేణుకరాములు, ఎంపీటీసీ ఇనుగాల రజిత రాజిరెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఇనుగాల సంపత్‌రెడ్డి, కల్యాణ ఉత్సవ కమిటీ బాధ్యులు రేణురా ఎల్లమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డప్పు చప్పుళ్లు, వాయిద్యాలతో గ్రామస్తులతో కలిసి పుట్టమట్టి కోసం తరలివెళ్లారు. రాత్రి మహిళలందరూ సామూహికంగా బోనాలతో ఎల్లమ్మ ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. కమిటీ బాధ్యులు ఇనుగాల సంపత్‌రెడ్డి, ఇనుగాల యుగేందర్‌రెడ్డి, డాక్టర్ పొన్న బీరయ్య, ఒగ్గు రాజు, బత్తిని రాజు, సామల సురేష్, ఎండీ.అన్వర్, బొమ్మినేని సురేందర్‌రెడ్డి, బత్తిని శ్రీను, తాళ్లపెల్లి సురేష్, బల్ల రాజు, పొన్న సుధీర్, ఎస్‌కే సలీమ్ పాల్గొన్నారు.

చరిత్ర, సైన్స్‌పై కేంద్ర ప్రభుత్వ వైఖరి సరికాదు

స్టేషన్‌ఘన్‌పూర్: ఎన్‌సీఈఆర్టీ సిలబస్ నుంచి జీవ పరిణామక్రమం, పునరుత్పత్తి పాఠ్యాంశాలను, చరిత్ర నుంచి మొఘలు చరిత్ర, గాంధీ హత్య, గుజరాత్ అల్లర్లు తదితర పాఠ్యాంశాలను కేంద్ర ప్రభుత్వం తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాష్ అన్నారు. డివిజన్ కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ చర్య సైన్స్, చరిత్రపై మతశక్తుల దాడిగా పేర్కొన్నారు. నూతన విద్యావిధానం పేరుతో భారతీయ సమాజంపై కేంద్ర ప్రభుత్వం ధ్వంస రచన చేస్తుందన్నారు. ఈవిషయమై ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న శాస్త్ర, సాంకేతిక విద్యా సంస్థలకు చెందిన 1,800 మంది సైన్స్ అధ్యాపకులు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు ఎన్‌సీఈఆర్టీ చర్యలను తప్పుపడుతూ సంస్థ డైరెక్టర్‌కు లేఖలు రాశారన్నారు. అభ్యుదయ, ప్రజాస్వామికవాదులు, సైన్స్ ప్రేమికులు అందరూ ఈ చర్యలను తీవ్రంగా ప్రతిఘటించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్‌సీఈఆర్టీ తక్షణమే తమ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

సకాలంలో ఇంటి పన్ను చెల్లించాలి

జనగామ రూరల్: పట్టణంలోని ప్రజలు తమ ఇంటి పన్నులను సకాలంలో చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ రజిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 ఆస్తి పన్ను చెల్లించేవారికి 5 శాతం రాయితీ కల్పించబడుతుందని పేర్కొన్నారు. ఆరు రోజులు ఈ అవకాశం ఉంటుందని , ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఎక్సైజ్ పోలీసుల దాడులు



రఘునాథపల్లి: మండలంలోని యాపలగడ్డతండా, చర్లతండా, కుసుంబాయితండాలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ఆయా తండాల్లో అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న గుగులోత్ భీమా, బానోత్ కవిత, గుగులోత్ లక్ష్మి, గుగులోత్ హరి, గుగులోత్ శాంతమ్మ, గుగులోత్ బాలు ఇళ్లలో దాడులు నిర్వహించి గుడుంబాకు వినియోగించే 100 లీటర్ల బెల్లం పానకం డ్రమ్ములను ధ్వంసం చేశారు. 19 లీటర్ల గుడుంబా, రెండు కేజీల పటిక స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై ఎస్.రజిత మాట్లాడుతూ అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న ఆరుగురిపై కేసులు నమోదు చేశామన్నారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి, కానిస్టేబుల్స్ వెంకటస్వామి, వెంకన్న, రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవాలకు పరిమితం చేయొద్దు



దేవరుప్పుల: గిట్టుబాటు ధర కల్పన కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభోత్సవాలకు పరిమితం చేయొద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సీజన్‌కు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం వల్ల ప్రకృతి వైపరీత్యాలకు భయాందోళనలు చెంది ఇప్పటికే 60 శాతం రైతులు ప్రైవేట్ దళారులకు ధాన్యాన్ని అమ్ముకున్నారని చెప్పారు. జిల్లాలో అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ఎకరకానికి రూ.50 వేల నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సంక్షిప్తంగా

పరిహారానికి దరఖాస్తు చేసుకోవాలి



బచ్చన్నపేట: మండలంలోని పలు గ్రామాల్లో వడగళ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులు ఆయా గ్రామాల వ్యవసాయ విస్తరణాధికారులకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి విద్యాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో వడగళ్లు, ఈదురు గాలులకు 15వేల ఎకరాల్లో వరి పంట, 900 ఎకరాల్లో మామిడి తోటకు నష్టం జరిగిందన్నారు. పంట నష్టాలను ఆయా గ్రామాల ఏఈఓలు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నారని అన్నారు. రైతులు పట్టేదారు పాసు పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు జిరాక్స్ కాపీలను తనిఖీకి వచ్చిన ఏఈఓలకు అందించాలని, రైతులు తమ పేర్లను దగ్గరుండి నమోదుచేసుకోవాలని సూచించారు. ఏఈఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వేలంపాట వాయిదా

బచ్చన్నపేట: కొడవటూర్‌లోని స్వయంభూ శ్రీ సిద్ధేశ్వరాలయంలో వివిధ హక్కులకు నిర్వహించిన వేలం పాటలకు సరైన వేలం రానందున వాటిని వాయిదా వేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి చిందం వంశీ తెలిపారు. సోమవారం ఆలయ ఆవరణలో టెంకాయలు, పూజాసామగ్రి తదితర అమ్ముకొనుటకు వేలం పాటను నిర్వహించామన్నారు. సరైన వేలం పాట రానందున వాయిదా వేస్తున్నామని, ఈ టెండర్లు తిరిగి నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. దేవాదాయ ఇన్‌స్పెక్టర్ నారాయణదాస్ సుమతి, ఆలయ ప్రధాన పూజారి ఓంనమశివాయ, సిబ్బంది చల్ల రాజేందర్‌రెడ్డి, మధు, క్రాంతి, భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నిక



పాలకుర్తి: పెరిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాలకుర్తి మండలం వావిలాలకు చెందిన దొంగరి మహేందర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం జనగామలో జరిగిన ఎన్నికల్లో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దా లింగయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా మహేందర్ పాలకుర్తిలో మాట్లాడుతూ పదవిలో ఉన్నంత వరకు సంఘం అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధికి కృషి

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రమైన ఘన్‌పూర్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నామని సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ అన్నారు. స్థానిక ఐదో వార్డులో రూ.5లక్షల ఎస్ఎఫ్‌సీ నిధులతో వేస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గ్రామాల సమగ్ర అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఎంపీటీసీలు సింగపురం దయాకర్, మునిగెల రాజు, వార్డు సభ్యుడు కుంభం నరేందర్‌ముదిరాజ్, కుంభం మధు, పీఆర్ ఏఈ రామకృష్ణ పాల్గొన్నారు.

కందకాలు నిర్మించుకోవాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న బాలశౌరి

తరిగొప్పుల: భూమిలో ఎల్లప్పుడూ తేమశాతం ఎక్కువ ఉండాలంటే పొలం గెట్ల వెంబడి కందకాలు, మట్టి కట్టలు, రాతి కట్టలు నిర్మించుకోవాలని లోడీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం. బాలశౌరి సూచించారు. లోడీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మానోస్ యూనిదాస్ సహకారంతో సంస్థ డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి ఆదేశానుసారం సోమవారం మండల పరిధిలోని పలు గిరిజన తండాల్లో నీటి నిల్వల వల్ల కలిగే లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలశౌరి మాట్లాడుతూ పల్లపు ప్రాంతాల్లో వర్షాకాలంలో వర్షపు నీరు వృథాగా పోతుందని, గెట్ల వెంబడి కందకాలు నిర్మించుకోవడం ద్వారా నీరు మన పొలంలోనే ఇంకిపోతుందని, భూసారం కూడా కొట్టుకుపోకుండా ఉంటుందని, తద్వారా పంటల దిగుబడి అధికంగా వస్తుందని అవగాహన కల్పించారు. మండల ఫీల్డ్ ఆఫీసర్ కోడం సత్యనారాయణ, ఫీల్డ్ స్టాఫ్ కనకం రవీందర్, భూక్య బిచ్చ, ముడావత్ తిరుమల, పిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక దృక్పథాన్ని నేర్పించాలి

కొడకండ్ల: ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక దృక్పథాన్ని నేర్పించాలని, తద్వారా నవ సమాజ నిర్మాణానికి దోహద పడుతుందని ఎంపీపీ, మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని మైరెడీమేర్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ప్రసన్నపాల్ అధ్యక్షతన నిర్వహించిన స్కూల్‌డేలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు కూడా చిన్ననాటి నుంచే సామాజిక సేవను అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకొన్నారు. అనంతరం వివిధ క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. టీఎస్ఆర్ఎస్ ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్, మార్కెట్ చైర్మన్ రాము, ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకయ్య, సర్పంచ్ మదుసూధన్, ఆసీఫ్, వెంకటనారాయణ, షన్నా, జాషువా పాల్గొన్నారు.